నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

బుధవారం 13, డిసెంబర్ 2023 పేజీలు: 04


## భారీగా పట్టుబడ్డ నల్ల బెల్లం, పట్టిక

2





# అత్త శపథం నెరవేర్చిన కోడలు..




## ఇంతకీ.. ఎవరా కోడలు..? | ఏంటి ఆ శపథం?



నేటి ఫోకస్ న్యూస్, పాలకుర్తి-డిసెంబర్ 12:

మామిడాల యశస్విని రెడ్డి ఇప్పుడు తెలంగాణలో మారుమోగుతున్న పేరు ఇది. తాజాగా జరిగిన ఎన్నికల్లో ఆరు సార్లు ఎమ్మెల్యే అయిన ఎర్రబెల్లి దయాకర్ రావు మీద యశస్విని రెడ్డి విజయం సాధించారు. ఇరవై ఆరేళ్ల వయసున్న యశస్విని రెడ్డి తన వయసు కంటే ఎక్కువ రాజకీయ అనుభవం ఉన్న దయాకర్ రావు రాజకీయ జీవితానికి చెక్ పెట్టారు.

అయితే తెలంగాణ ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే సీటును ఝాన్సీ రెడ్డి ఆశించారు. ఝాన్సీ రెడ్డి ఎన్నారై. ఆమెకు విదేశాల్లో పలు వ్యాపారాలు, కంపెనీలు ఉన్నాయి. అయితే ఎప్పటినుండో ఝాన్సీ రెడ్డి పాలకుర్తిలో పలు సేవా కార్యక్రమాలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకి దగ్గరవుతున్నారు. ప్రజలకి మరింత సేవ చేయాలని ఉద్దేశంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరి సీటు ఆశించారు. కాంగ్రెస్ పార్టీకి కూడా ఝాన్సీ రెడ్డికి సీటు కేటాయించింది. అయితే ఝాన్సీ రెడ్డికి భారతీయ పౌరసత్వం విషయంలో చిక్కులు రావడంతో వెంటనే కాంగ్రెస్ పార్టీ ఆ సీటును ఝాన్సీ రెడ్డి కోడలు యశస్విని రెడ్డికి కేటాయించింది.

ఎన్నికల్లో ఝాన్సీ రెడ్డి ఎలాగైనా తన కోడలు యశస్విని రెడ్డిని గెలిపించాలని పట్టుదలతో పని చేసింది. రాజకీయ అనుభవం లేని యశస్విని రెడ్డి మిగతా 2లో..



2

## వైద్య బృందంతో ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ సమీక్ష

## కాంగ్రెస్ కార్యకర్తను పరామర్శించిన హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి



2

# అత్త శపథం నెరవేర్చిన కోడలు



దయాకర్ రావుని కాదని పాలకుర్తి ప్రజలు ఈసారి యశస్విని రెడ్డికి పట్టం కట్టారు.

రాజకీయ వారసత్వాన్ని కొనసాగిస్తానని తెలిపారు. తన అత్తకు పౌరసత్వాన్ని రాకుండా అడ్డుకున్నారు గాని వారసత్వం రాకుండా అడ్డుకోలేకపోయారని అన్నారు. మళ్లీ తనకు తిరిగి విదేశాలకు వెళ్లి ఉద్దేశం లేదని పాలకుర్తి ప్రజలకు సేవ చేసేందుకు తన జీవితం అంకితం అని చెప్పుకొచ్చారు.

పాలకుర్తి ప్రజల బాధలు దగ్గర నుండి చూసేసరికి చలించిపోయానని అన్నారు.

(మొదటిపేజీ తరువాయి..)

ప్రచారంలో కూడా పలుమార్లు చిన్న చిన్న తప్పిదాలు చేశారు. జై కాంగ్రెస్ అనబోయి జై కేసీఆర్ అన్నారు. రాజకీయ ఉద్దండుడైన ఎర్రబెల్లి ముందు యశస్విరెడ్డి నిలబడుతుందా అంటూ పలువురు అనుమానాలు కూడా వ్యక్తం చేశారు. అయినా అవేమీ పట్టించుకోకుండా తప్పుల నుంచి నేర్చుకుని పాలకుర్తి ప్రజల నమ్మకాన్ని గెలుచుకుని ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అందరి అనుమానాలను పటాపంచలు చేస్తూ ఆరుసార్లు ఎమ్మెల్యేగా ఉన్న ఎర్రబెల్లి తన ఆలోచన అంతా పాలకుర్తి ప్రజల అభివృద్ధి గురించేనని స్పష్టం చేశారు. దగాకోరు దయాకర్ రావు వల్ల పాలకుర్తి ప్రజాలు చాలా ఇబ్బంది పడ్డారని,15 ఏళ్ల బాధని ఐదేళ్లలో తీరుస్తానని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని తెలిపారు. అలాగే తన నియోజకవర్గంలో ఉన్న ప్రతి గ్రామంలోని సమస్యలను పరిష్కరిస్తామని పేర్కొన్నారు. పాలకుర్తి ప్రజలు పెట్టుకున్న ఆశలను వమ్ము చేయమని అన్నారు.

# వైద్య బృందంతో ఎమ్మెల్యే వంశీకృష్ణ సమీక్ష

- రోగుల పట్ల విధి నిర్వహణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి
- ఎవ్వరి బెదిరింపులకు తలొగ్గి పనిచేయదు
- ధైర్యంగా ఉండండి అండగా మేముంటం
- ప్రభుత్వ ఆసుపత్రి ఎన్ని తనిఖీచేసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ



ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి పోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ డిసెంబర్ 12:

అచ్చంపేట పట్టణంలో ఉన్న 100 పడకల ప్రభుత్వ దావఖానను ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సందర్శించి వైద్య బృందం, సిబ్బంది తో సుదీర్ఘంగా సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ముందుగా ఎమ్మెల్యే వంశీకృష్ణకు వైద్యులు ఘనంగా పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు. మంగళవారం ఎమ్మెల్యే వంశీకృష్ణ ఆసుపత్రి బృందంతో మాట్లాడుతూ..... విధి నిర్వహణలో వైద్యులు, తోటి సిబ్బంది ఎవరి బెదిరింపులకు తలవంచకుండా ధైర్యంగా ఎవరి పని వాళ్లు చేసుకోవాలని డాక్టర్లకు సూచించడం జరిగింది. నియోజకవర్గంలో పేదరికం లో ఉన్నవారు అధికంగా ఉండడం వల్ల ప్రతి ఒక్కరు ఎవరికైనా అపాయం చోటు చేసుకుంటే ప్రభుత్వ ద్వారా చికిత్స కోసం వచ్చిన వారికి వైద్యులు నాణ్యమైన వైద్యం చేయాలన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తే ఎవరిని ఉపేక్షించేది లేదని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఘాటుగా హెచ్చరించారు. ఎవరి బెదిరింపులకు తలవంచకుండా ధైర్యంగా పనిచేయండి మీకు అన్నివేళలా అండగా, తోడుగా మేముంటామని తెలిపారు. వచ్చిన రోగులను ఆప్యాయతతో పలకరిస్తూ వారికున్న జబ్బు మన పలకరింపుతో సగం మానసికంగా రోగులను బాగు చేయుచున్నారు. వచ్చిన పేషెంట్లను పై అధికారులు, వైద్యులు, సిబ్బంది ఎవరైనా ప్రేమతో దగ్గరికి తీసుకొని ప్రథమ చికిత్స అందించి తధానంతరం వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య విధానం పరిషత్ అధికారి ప్రభు, డిసిహెచ్ రమేష్ చంద్ర, వైద్యులు శంకర్ నాయక్ లతోపాటు, స్టాఫ్ నర్స్ లు, సిబ్బంది పాల్గొన్నారు.



# కాంగ్రెస్ కార్యకర్తను పరామర్శించిన హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి

రాయపర్తి, (నేటి ఫోకస్న్యూస్)-డిసెంబర్ 12:

మండల కేంద్రం లోని చక్రు తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త గుగులోతు వెంకన్న గత కొంతకాలంగా కాలు విరిగి ఉన్న అయన ఇంటి వెళ్లి పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి పరామర్శించి వైద్య ఖర్చు నిమిత్తం 20వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకొని వారి కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు..ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హమ్య నాయక్, సీనియర్ నాయకులు నిరంజన్ రెడ్డి, తిరుపతి రెడ్డి గారు, మండల నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అచ్చంపేట ఎన్టీఆర్ మినీ స్టేడియంలో 4త్ జోనల్ మీట్ క్రీడా పోటీలు

## – డిటిడిఓ కమలాకర్ రెడ్డి

ఉమ్మడి మహబూబ్నగర్ (నేటి ఫోకస్న్యూస్ ప్రతినిధి)-ఆర్.భరత్ డిసెంబర్ 12:

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మున్సిపల్ కేంద్రంలో ఈనెల 14 నుండి 16 వరకు 4 వ జోనల్ మీట్ అథ్లెటిక్ క్రిడలకు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ఇన్చార్జి పీవో ఉదయ్ కుమార్ ఆదేశాల మేరకు క్రీడలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని డిటిడిఓ కమలాకర్ రెడ్డి మంగళవారం ఆయన దిశాకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి మహబూబ్నగర్, నల్గొండ జిల్లాల పరిధిలో ఉన్న ఆశ్రమ, గిరిజన పాఠశాల, వసతిగృహాలు క్రీడాకారులు సుమారు 2వేల మంది క్రీడాకారులు సిబ్బంది ఈనెల 14 నుండి జరిగే క్రిడలకు అచ్చంపేట పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఏర్పాటు చేస్తున్నామనారు. ఈ క్రీడలలో కబడ్డీ, కోకో, వాలీబాల్ మరియు అథ్లెటిక్స్ అండర్ 14 విభాగాలలో పాల్గొంటారని ఇక్కడ ఎంపికైన క్రీడాకారులను రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపిక చేస్తామని తెలిపారు. ఈ క్రీడల నిర్వహణకు జిల్లా స్పోర్ట్స్ అధికారి బిమ్లా నాయక్ , ఆధ్వర్యంలో 12 మంది పీడీలు పాల్గొంటారని, క్రీడలకు హాజరయ్యే విద్యార్థుల కోసం మూడు రోజుల పాటు బస తోపాటు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అన్నారు. పై రెండు ఉమ్మడి జిల్లాల నుండి బుధవారం సాయంత్రం పొద్దుపోయే వరకు క్రీడాకారులు చేరుకుంటారన్నారు. క్రీడా ఏర్పాట్లను ఏసీఎంవో తిరుపతయ్య, డిప్యూటి ఈవో శంకర్, హెచ్ డబ్ల్యు ఓ లు తదితరులు ఏర్పాట్లు పరిశీలించారు.





# భారీగా పట్టుబడ్డ నల్ల బెల్లం, పట్టిక

- నియోజకవర్గంలో ఎక్సైజ్ శాఖ అధికారులు విస్తృతంగా దాడులు
- యువత కేసుల్లో బలి కావద్దు: ఎక్సైజ్ సిఐ కృష్ణయ్య



**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్న్యూస్)-చారకొండ వెంకటేష్, డిసెంబర్ 12:**

ఎక్సైజ్ శాఖ అధికారులు కళ్ళు కప్పి ఇదే వ్యాపారంగా చేసుకుని కొందరు యువకులు అక్రమంగా తరలిస్తున్న ప్రతినిత్యం నల్లబెల్లం, పట్టిక, సారా విచ్చలవిడిగా నియోజకవర్గంలో ఉన్న ప్రధానమైన గ్రామాలకు సరఫరా చేస్తూ మూడు పువ్వులు ఆరు కాలు అన్నచందంగా అక్రమ వ్యాపారం కొనసాగిస్తున్నారు. ఎక్సైజ్ శాఖ అధికారులు అందుకు భిన్నంగా అక్రమంగా వ్యాపారం కొనసాగిస్తున్న వారిపై ప్రత్యేక దృష్టి సారించి నిత్యం ఎక్సైజ్ శాఖ వారికి తెలిసిన సమరచారంతో దాడులు నిర్వహిస్తూ పలువురుపై కేసులు పెడుతున్నారు. అయినప్పటికీ కొంతమంది యువత అనతి కాలంలో డబ్బు సంపాదించాలని ఆశతో అక్రమ వ్యాపారానికి తెరలేపుతున్నారు. ఇప్పటికే ఎక్సైజ్ శాఖ అధికారులు పలు గ్రామాలలో యువత చెడు మార్గంలో వెళ్లకుండా అవగాహన కల్పిస్తున్నారు. మంగళవారం అచ్చంపేట మండల పరిధిలోని చౌటపల్లి తండా దగ్గర 20 బ్యాగుల్లో నల్ల బెల్లంతో పట్టు పడడం జరిగిందని సీఐ కృష్ణయ్య తెలిపారు. 60 కేజీల నల్ల బెల్లం, 100 కేజీల పట్టిక రైడింగ్ చేస్తుండగా దొరికిందన్నారు. ఇట్టి విషయంపై హనుమంతు అనే వ్యక్తిని అరెస్టు చేయడం జరిగిందన్నారు. అతనిపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు బాలరాజు, సతీష్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



# నూతన ఎమ్మెల్యేలను హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ యూనియన్ ఘన సన్మానం

- నాగర్ కర్నూల్ జిల్లా హాస్టల్ వెల్ఫేర్ యూనియన్ నాయకులు
- మీ సమస్యలకు పరిష్కారానికి కృషి చేస్తా అన్న ఎమ్మెల్యే

**అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి)-ఆర్.భరత్ డిసెంబర్ 12 :**

అచ్చంపేట నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ గారిని వారి స్వగృహమునందు నాగర్ కర్నూలు జిల్లా హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ జిల్లా అధ్యక్షులు రామావత్ శ్రీరామ్ ఆధ్వర్యంలో జిల్లా బాడీ అందరూ మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేతో సత్కరించి శాలువలతో సన్మానం చేయడం జరిగినది ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ వారితో సమీక్ష సమావేశం నిర్వహించి వారితో మీరు అందరూ కృషి చేయడం ద్వారా గెలుపొందాను అని తెలియజేస్తూ మీరు మీ వసతి గృహాల్లో ఉన్నటువంటి విద్యార్థులను తల్లితండ్రుల స్థానంలో ఉండి వారిని మంచిగా చూసుకోవాలని మీకు ఇలాంటి సమస్యలు ఉన్న పరిష్కారానికి కృషి చేస్తానని మీకు నా యొక్క అండదండలు ఎల్లవేళలా ఉంటాయని తెలియజేశారు అదేవిధంగా వారిని కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి కృష్ణయ్య,అసోసియేట్ ప్రెసిడెంట్ మూడవత్ రాములు నాయక్,ఇసీ నెంబర్ మూడవత్ నాగరాజు,సంఘ సభ్యులు వింజమూరు మల్లేష్,రమేష్,డి తిరుపతయ్య, సాజిత్ పాషా రిటైర్డ్ టీచర్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వంశీకృష్ణకు ఘన సన్మానం

- అత్యధిక మెజార్టీతో గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు
- ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మల్లెపల్లి జగన్

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్న్యూస్)-చారకొండ వెంకటేష్ డిసెంబర్ 12:**



అచ్చంపేట నియోజకవర్గం ప్రజలు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని అత్యధిక మెజారిటీతో గెలిపించిన ప్రజలకు పేరుపేరునా జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మల్లెపల్లి జగన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం అచ్చంపేట పట్టణంలోని ఎమ్మెల్యే స్వగృహం నందు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మల్లెపల్లి జగన్ ఘనంగా పూల బుక్కెన సమర్పించి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ...... అచ్చంపేట ప్రజలు బీఆర్ఎస్ పార్టీ నాయకునికి తమ ఓటు హక్కు ద్వారా తగిన బుద్ధి చెప్పి వలసవాది అయిన గువ్వల బాలరాజు ఇంటికి పంపించరన్నరు. నిరంతరం ప్రజల మధ్య ఉండే ప్రజల సౌలభ్యం కోసం పరితపించే అసలు సిసలైన డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణను ఎమ్మెల్యేగా గెలిపించారన్నారు. అలుపెరుగని దృఢ సంకల్పంతో ప్రజాక్షేత్రంలో నిలబడి ఎప్పటికప్పుడు ప్రజల మన్ననాలు పొందుతూ, ప్రజల పక్షపాతిగా నిలబడి గెలిచిన ఎమ్మెల్యే వంశీకృష్ణకు ప్రజలు అడుగడుగున స్వాగతాలు పలుకుతూ ఉండడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రజల మనిషి, సేవకుడు, నాయకుడు గా గెలిపించి తీరారన్నారు. అచ్చంపేట నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిపించే నాయకుడు, మన అందరి ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ, స్థానిక దళిత విభాగం నేతలు అమ్రాబాద్ అధ్యక్షుడు చింతల రాజగోపాల్, బల్మూరు మండల అధ్యక్షుడు వెంకటయ్య, అచ్చంపేట అధ్యక్షుడు ముత్యాలు, కాశన్న, రాజు తదితరులు పాల్గొన్నారు.





# ఉమామహేశ్వర ఆలయంలో మహిళలు దీపాంతలతో పూజలు

- శివ క్షేత్రంలో ఉచిత అన్నదానం మహాభాగ్యం

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్న్యూస్) -చారకొండ వెంకటేష్ డిసెంబర్ 12:**

శ్రీశైలం ముఖద్వారంగా పిలవబడుతున్న ఉమామహేశ్వర పుణ్యక్షేత్రంలో మంగళవారం మహిళలు పెద్ద ఎత్తున ఆలయ క్షేత్రం ముందు భాగంలో గజస్తంభం ముందు దీపాంతలతో మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం ఉదయం 10 నుండి సాయంత్రం వరకు భక్తులతో శివ క్షేత్రం శివనామ స్వరముతో కిటకిటలాడింది. శ్రీశైలం వెళ్లే పర్యాటకులు ముందుగా ఉమామహేశ్వర క్షేత్రానికి వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడి నుండి శ్రీశైలం బయలుదేరుతున్నారు. ఉమామహేశ్వర క్షేత్రానికి వచ్చిన ప్రతి ఒక్కరు అభివృద్ధిని చూసి హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా అయిన కొండపై అన్నదాన కార్యక్రమం చేపట్టడం ఎంతో సంతోషంగా ఉందని భక్తులు, వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన పర్యాటకులు ఆనంద డోలికలు మునిగి తేలుతున్నారు. నల్లమల్ల లో పురుడు పోసుకున్న ఉమామహేశ్వర క్షేత్రం ప్రకృతి రమణీయం, అహోలదకరమైన వాతావరణం, మనసును శాంతింపజేసే చల్లని శివ క్షేత్రంలో సేద తీరుస్తూ భక్తులు ధర్మసిల్లిపోతున్నారు. ఉమామహేశ్వర క్షేత్రం నికి వచ్చిన ప్రతి ఒక్కరు మళ్ళీ మళ్ళీ ఇక్కడికి రావాలనిపిస్తుందని భక్తులు, పర్యటకులు అంటున్నారు.



# ఎమ్మెల్యే బీఆర్ఎల్‌తో జిల్లా సాధన సమితి నేతల భేటీ!

## జిల్లా ఏర్పాటు మొదటి డిమాండ్‌ను నెరవేర్చాలి..

**మిర్యాలగూడ, (నేటి ఫోకస్ న్యూస్)-డిసెంబర్12:**

మిర్యాలగూడ జిల్లా ఏర్పాటు మొదటి డిమాండ్ ను ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి వెంటనే నెరవేర్చాలని మిర్యాలగూడ జిల్లా సాధన సమితి నాయకులు , బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మాలోత్ దశరథ్ నాయక్, డాక్టర్ జాడి రాజు, మారం శ్రీనివాస్, రాపోలు పరమేష్ లు కోరారు. మిర్యాలగూడను జిల్లా చేయాలని, ఎన్నికల సమయంలో మిర్యాలగూడ జిల్లా ఏర్పాటు కోసం కృషి చేస్తానని మొదటి హామి ఇచ్చి గెలుపొందిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డిని గెలుపొందిన సందర్భంగా అభినందనలు తెల్పడంతో పాటు మిర్యాలగూడ జిల్లా ఏర్పాటు విషయమై తక్షణం కృషి చేయాలని జిల్లా సాధన సమితి అధ్వర్యంలో కోరారు. ఈ సంధర్భంగా జిల్లా సాధన సమితి నేతలు మాట్లాడుతూ ప్రజా అభిప్రాయానికి అనుగుణంగా జిల్లా ఏర్పాటు కోసం కృషి చేస్తానని ఇచ్చిన హామీని నిలబెట్టు కోవాలని సూచించారు. జిల్లా ఏర్పాటు కోసం జరిగిన ఉద్యమాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చలని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా సాధన సమితి స్టీరింగ్ కమిటీ సభ్యులు బెజ్జం సాయి, మురళీ యాదవ్, జ్వాలా వేంకటేశ్వర్లు, దుర్గయ్య, సుధాకర్, అంజయ్య, సిరసాల శ్రీనివాస్, మోసీన్, తదితరుల పాల్గొన్నారు.



## ఉద్యమకారులపై కేసులను

# ఎత్తి వేయడం హర్షనీయం



**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 12:**

తెలంగాణలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాన్నే పణంగా పెట్టి పోరాటం చేసిన ఉద్యమకారులపై పెట్టిన కేసులను ఎత్తివేయడం హర్షనీయమని బొరిశెట్టి అల్లాబాబు అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎంతోమంది విద్యావంతులు, నిరుద్యోగులు, ప్రతిభవంతులు పోరాటం చేసి నాటి నుండి నేటి వరకు ప్రభుత్వ కొలువులకు వయో పరిమితి దాటిపోయి తమ బంగారు భవిష్యత్తును కోల్పోయారని అన్నారు. అంతే కాకుండా ఉద్యమ కాలం నాటి నుండి నేటి వరకు ఉద్యమకారుల పరిస్థితి చాలా ఇబ్బందికరంగా ఉందన్నారు. గత ప్రభుత్వం దృష్టికి ఎన్నిసార్లు తీసుకువెళ్లిన మా సమస్యలు పరిష్కారం కాలేదని అన్నారు.అంతేకాకుండా తొలి దశ,మలిదశ ఉద్యమకారులను గుర్తించి వైద్యం,బస్సు , రైలు ఉచిత పాసులు ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి 250 గజాల ఇంటి స్థలంతో పాటు కేంద్ర ప్రభుత్వం స్వతంత్ర సమరయోధులకు ఇస్తున్న పెన్షన్ మాదిరిగా తెలంగాణ రాష్ట్ర సమరయోధుల పెన్షన్ ఇచ్చి మా కుటుంబాలను ఆదుకోవాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. 2001 నుంచి 2014 వరకు ఉద్యమకారులపై ఉన్న కేసులను ఎత్తి వేసినందుకు ఈ సందర్భంగా వారు కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉద్యమకారులు మల్లేశం యాదయ్య, వెంకటేశ్వర్లు, ముద్దసాని వెంకటేశ్వర్లు , గాదగాని రమేష్, వాసిరెడ్డి నర్సింహారెడ్డి,తాళ్ల మల్లయ్య,శివ,నాల్లం శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు .



## పద్మశాలి అభివృద్ధికి

# కృషి చేస్తా..

■ ఎమ్మెల్యే వంశీకృష్ణ



**ఉమ్మడి మహబూబ్నగర్, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి)-ఆర్.భరత్ (డిసెంబర్ 12)**

అచ్చంపేట శాసనసభ్యునిగా భారీ మెజారిటీతో గెలిచిన నల్లమల ముద్దుబిడ్డ వంశీకృష్ణ గారికి పద్మశాలి యువజనసంఘం ఆధ్వర్యంలో వారి స్వగృహంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ గారికి శాలువా కప్పి, నూలు మాల వేసి పూల మొక్క ఇచ్చి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ గారు మాట్లాడుతూ పద్మశాలీయుల అభివృద్ధికి తన సహకారం ఎప్పుడు ఉంటుందని తెలిపారు. మనం అందరం సమిష్టిగా అచ్చంపేట ని ప్రగతి పథంలో నడుపుదామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి యువజనసంఘం జిల్లా అధ్యక్షులు కోట కిషోర్, గంజి రమేష్, కోకల సంతోష్, రమేష్, పరమేష్, సైదులు, మల్లికార్జున్, నవీన్, చంటి, శివ, రాజు, శ్రవణ్, శ్రీను, సుధాకర్, నరేష్, రాఘవ లు పాల్గొన్నారు.

## అసంపూర్తి పనులు సకాలంలో

# పూర్తి చేయాలి

**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 12:**

కస్తూర్బా పాఠశాలలో అసంపూర్తి పనులు సకాలంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఈఈ నరేందర్ రెడ్డి, డీఈ అరుణ్ కుమార్ లు తెలిపారు.మంగళవారం డివిజన్ కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో కొనసాగుతున్న పలు రకాల సివిల్ పనులను జీఈసీఓ విజయ కుమారి తో కలిసి ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షించారు. పనుల తీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. బాలికలకు అసౌకర్యం కలగకుండా సకాలంలో పనులు పూర్తి చేయాలని సూచించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. నిరుపేద విద్యార్థుల సౌకర్యార్థం ప్రారంభించిన కస్తూర్బా పాఠశాలల్లో విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా పలు రకాల సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. పాఠశాల అధికారుల సూచనల మేరకు సమస్యలు గుర్తించి తగు పనులు సకాలంలో పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. జీఈసీఓ విజయ కుమారి మాట్లాడుతూ.. కస్తూర్బా పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడంతోపాటు వృత్తి విద్యలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. యోగా, క్రీడా శిక్షణతో పాటు కరాటే వంటి ఆత్మరక్షణ విద్యలు నేర్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి బి. శైలజ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

